# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# ప్రారంభ పరీక్ష (Pre – Test) – 2012 - 2013

**తరగతి : 6వ**

**విషయం : తెలుగు**

---

1. కింది పదాలు చదవండి.

   1. దేశభక్తి 2. జంబుకము 3. సార్థకము 4. కనుమ 5 భైరవుడు

   6. సమయస్ఫూర్తి 7. తృణప్రాయం 8. ఉత్సాహజనకం

   9. గజేంద్రమోక్షం 10. చిత్రలేఖనం

2. పటిక ఆధారంగా వాక్యాలు రాయండి, చదవండి.

| | | |
|---|---|---|
| వేటగాడు | ఆడవికి | తీసుకొని వెళ్ళాడు |
| | అడవి పందిని | వెళ్ళాడు |
| | విల్లును | చంపాడు |
| | వలను | ఎక్కుపెట్టాడు |

3. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

   (పూవులను, తల్లి, కనక, వెలుతురుల్, భూదేవి

   అ. పొగడరా నీ ............................... భూమి భారతిని

   ఆ. ఏ మంచి ............................... ప్రేమించినావో

   ఇ. నినుమోసె ఈ తల్లి ......................... గర్భమున

   ఈ. సూర్యుని ............................ సోకునందాక

   ఉ లేదురా ఇటువంటి ........................... యెందు

4. కింది పేరా చదివి తప్పులున్న పదాల కింద గీతగీసి వాటిని సరి చేసి రాయండి.

   హైదరాబాద్‌లో రామస్వామి అనే కారికుడు ఉన్నాడు. అతనికి పదవ తరగతి చదివిన అమాయి, తొమ్మిదవ తరగతి చదివే అబాయి ఉన్నారు. వారి కుటుంబం పారిశామికవాడలో నివసిస్తోంది. రామసామి. తనకు వచే కొదిపాటి జీతంతో సంసారాన్ని గడుపుతునాడు.

5. పద్య వాక్యాలు సరిచేసి రాయండి.

పుత్రుని గనుకొని పొగడగ

పుత్రోత్సాహము తండ్రికి

పుత్రుడు, జన్మించినపుడె పుట్టదు జనులా

పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ

6. కింది గేయాన్ని చదివి భావాన్ని సొంత మాటల్లో చెప్పండి.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా

ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా

పొగడరా నీ తల్లి భూమి భారతిని

నిలుపరా నీజాతి నిండు గౌరవము

7. కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. రాయండి.

కళ్యాణ కటకమనే పట్టణంలో ఒక వేటగాడు ఉండేవాడు. అతని పేరు భైరవుడు. అతడు ఒక రోజు వేటకై అడవికి బయలుదేరాడు. తనతో వెంట వల, ఉరులు, ధనుర్బాణాలు మొదలైన సాధనాలను తీసుకువెళ్ళాడు. అడవిలో ఒక చోట చూడముచ్చటగా ఉన్న జింకను వేటాడడానికి మచ్చుపెట్టి, చెట్టు చాటున ఉండి చూస్తున్నాడు. కొంత సేపటికి అక్కడికి ఒక జింక వచ్చింది. భైరవుడు దానిని చూసి సంతోషించాడు. విల్లును ఎక్కుపెట్టి, బాణంతో గురిచూసి కొట్టాడు. బాణం గురి వస్తుంది. తరువాత ఏమయింది ...................

అ. వేటగాడి పేరేమి? అతడు ఎక్కడ నివసిస్తున్నాడు?

ఆ. వేటగాడు వేటకోసం ఏఏ సాధనాలు తీసుకొని వెళ్ళాడు.

ఇ. వేటగాడు జింకను చూసె ఏమి చేశాడు?

ఈ. చివరకు ఏమి జరిగి ఉంటుంది? ఊహించి చెప్పండి.

8. కింది పేరాను చదవండి. పట్టికను పూరించండి.

రామయ్య మంచి రైతు, అతడు రకరకాల పంటలను పండిస్తాడు. దేవమ్మ, రామయ్య భార్య, ఆమె భర్తకు పనుల్లో సహాయం చేస్తుంది. రాజు, రాధ, రామయ్య దేవమ్మల సంతానం. వారు చక్కగా బడికిపోతారు.

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియలు |
|---|---|---|---|
| | | | |

9. ఉక్తలేఖనంలో భాగంగా ఉపాధ్యాయుడు పదిపదాలు చెప్పాలి. అందులో సరళపదాలు 3, ద్విత్వ 3, సంయుక్త 2, సంశ్లేష 2 పదాలు చెప్పాలి.

10. కింది పదాలను చదవండి. వాటిను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

అ. ఆహారం - పరిశుభ్రత

ఆ. ఉగాది - కొత్తబట్టలు

ఇ. రామయ్య - కుర్చీ - పేపరు

11. కింది వాక్యాలలో గీతగీసిన పదాలు అర్థాలతో మరలా వాక్యాలు రాయండి.

1. పర్యావరణాన్ని <u>పరిరక్షించడం</u> మనందరి బాధ్యత
2. వర్షాలు కురవకపోతే <u>క్షామం</u> ఏర్పడుతుంది.
3. <u>నూతన</u> విషయాలను <u>అవగాహన</u> చేసుకోవాలి.

12. కింది పదాల ఆధారంగా చిన్న చిన్న వాక్యాలతో పేరా రాయండి.

కాకి - మాంసపు ముక్క - చెట్టు - నక్క - మాయమాటలు పాట - ఆట - జారిపడింది - ఎత్తు కెళ్ళింది - కాకి ఏడ్చింది.

13. ఇచ్చిన ఆధారాలతో పేరాను రాయండి.




14. మీ గ్రామం గురించి ఐదు వాక్యాలు రాయండి.

15. ఏదేని విన్నది లేదా / చదివిన కథను సొంత మాటల్లో రాయండి.